# మంత్రికి టీఎన్‌జీఓస్ శుభాకాంక్షలు



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ , గృహనిర్మాణ, సమాచార శాఖా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసిన టీ ఎన్ జీ ఓ జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్, కార్యదర్శి ఆర్ వీ ఎస్ సాగర్, జిల్లా కోశాధికారి భాగం పవన్ కుమార్. కల్లూరు యూనిట్ అధ్యక్షులు సవర్జన్ పాల్. వైరా యూనిట్ అధ్యక్షురాలు నాగ శివ స్వప్న. రూరల్ యూనిట్ అధ్యక్షులు వెంకటరెడ్డి. మహిళావిభాగం జిల్లా అధ్యక్షురాలు శాబాసు జ్యోతి ,జాయింట్ సెక్రెటరీ అరుణ ,మెడికల్ ఫోరమ్ అధ్యక్షులు బుద్ధ రామకృష్ణ. ఏ ఎమ్ సి ఫోరమ్ అధ్యక్షులు తాడేపల్లి కిరణ్. చంద్రకాంత్, ఇరిగేషన్ మెయింటెనెన్స్ ఫోరమ్ అధ్యక్ష కార్యదర్శులు వెంకటి, రమణారెడ్డి. ఇరిగేషన్ ఫోరమ్ కార్యదర్శి గాలిశెట్టి నరేష్, అన్వర్, రవి, ఈశ్వర్ జాకీ, ఫర్హత్, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ కవిత జన్మదిన వేడుకలు

**గార్ల, కెరటం న్యూస్ ప్రతినిధి**

మహబుబాబాద్ జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షురాలు మహబాద్ ఎంపీ మాలోత్ కవిత గారి జన్మదిన వేడుకలను గార్ల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గార్ల పట్టణ అధ్యక్షులు గాజుల గణేష్, పానుగంటి రాధాకృష్ణ, మండల ఉపాధ్యక్షులు బుడిగ మురళి, ఎంపీటీసీ శీలంశెట్టి రమేష్, సర్పంచులు దరావత్ సక్రు నాయక్, రత్నావత్ శంకర్, భూక్య శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కోట ఉత్తరయ్య, ఎండి షఫీ,



ఎంపీ కవిత పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న దృశ్యం

భూక్య హరిలాల్, లూనావత్ నరసింహ నాయక్, లక్ష్మీనారాయణ, బాలు నాయక్, రెడ్డి మల్ల ఉమేష్, పల్లెబోయిన మోహన్, సిరిమర్తి చంద్రశేఖర్ అభిమానులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# లేబర్ అడ్డా ఏదీ..?



**కెరటం న్యూస్, గార్ల ప్రతినిధి**

పొద్దంతా కష్టపడితేనే పూట గడిచే పరిస్థితుల్లో భవన నిర్మాణ కార్మికులతో పాటు దినసరి పనులు చేసే అనేక మంది కూలీలు ప్రత్యేకంగా ఒక స్థలం అంటూ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఎండ, వానలో గార్ల మండల కేంద్రంతో పాటు మండల కేంద్రములో పనికోసం ఎదురుచూస్తున్న కూలీల దయనీయ స్థితి అందరికి అవేదన కలిగిస్తోంది. తెల్లవారు జామునే చుట్టూ ఉన్న ఊర్ల లనుండి కూలీలు తరలి వస్తారు. వీరు నిలబడే చోట దుకాణాలు తెరిచిన వెంటనే యజమానులు వీరిని అక్కడి నుంచి వెల్లగోడుతున్నారు. ఎక్కడా నిలబడి కూలీ కోసం వెతుక్కోవాలో తెలియక ఇబ్బందులు పడుతున్నారు. రోజువారీ పనుల కోసం ఎదురు చూసేవారు ఉన్నారు. చుట్టూ పక్కల ఊర్ల నుండి ఎక్కువగా భవన నిర్మాణ పనులకే కూలీలు వస్తుంటారు.

**మహిళలకు రక్షణ కరువు...**

మండల కేంద్రానికి మగ కూలీలతో పాటు మహిళలు కూడా ఎక్కువ సంఖ్యలోనే వస్తున్నారు. వీరు కూడా రోడ్ల మీద ఎదురు చూస్తున్న క్రమంలో కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. వీటికి తోడుగా రక్షణ కూడా లేకుండా పోతుంది. పనిపేరుతో పిలిచే యజమానులు వారితో అసభ్యంగా ప్రవర్తించిన సంఘటనలు ఉన్నాయి. కూలీలు ఎక్కడికి వెళ్తున్నారో వివరాలు కూడా నమోదు చేసే పరిస్థితి లేకపోవడంతో మహిళలు పనులకు వెళ్లడానికి భయపడుతున్న సందర్భాలు ఉన్నాయి.

**ప్రత్యేక స్థలాలు కేటాయించాలి**

గార్ల మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మికులతో పాటు రోజువారీ కూలీ పనులకు వచ్చే కార్మికులకు ప్రత్యేక లేబర్ అడ్డాలకు స్థలాలు కేటాయించాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. స్థలాలు కేటాయించడంతో పాటు కూర్చోవడానికి షెల్టర్లు, అత్యవసర పరిస్థితుల్లో తిరిగి రాత్రి వేళల్లో ఊళ్ల లోకి వెళ్లలేని వారికి విశ్రాంతి గదులు ఏర్పాటు చేయాలి అని కోరుతున్నారు. కనీస మౌలిక వసతులు కల్పించాలని మహిళలకు రక్షణ ఉండే విధంగా చర్యలు చేపట్టాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి.

సంక్షేమ పథకాలకు

# దరఖాస్తు చేసుకోండి



**కెరటం న్యూస్, గార్ల ప్రతినిధి**

గార్ల మండలం, మరియు ఇల్లందు నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు, ఈ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుడిని కోరుకుంటున్నానని, మంగళవారం గార్ల మేజర్ గ్రామపంచాయతీ ఆవరణలో జరిగే కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకువచ్చిన 6 గారెంటీలు పథకాలను అర్హత ఉన్న ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకుని, రసీదు తీసుకోవాలని ప్రజలను కోరుకుంటున్నానని తెలిపారు.

గార్ల రైల్వే స్టేషన్

# అభివృద్ధి చెయ్యండి



**కెరటం న్యూస్, గార్ల ప్రతినిధి**

గార్ల రైల్వే స్టేషన్,లో ఇంటర్సిటీ, లేదా శాతవాహన, నిలుపుదల చేయాలని, మరియు అప్, డౌన్, ప్లాట్‌ఫారం పెంచాలని, ప్యాసింజర్స్ ట్రైన్లు కొనసాగించాలని, డిస్‌ప్లే, సౌకర్యం కల్పించాలని, ప్రయాణికులకు మంచినీటి సౌకర్యం కల్పించాలని, సమస్యలపై మహబూబాబాద్ ఎంపీ కవితకు, గార్ల రైల్వే ప్రయాణికుల కమిటీ తరఫున పానుగంటి రాధాకృష్ణ, బుడిగ మురళి గౌడ్, మాలోత్ బిక్కు, గండు బిక్షపతి గౌడ్, రమేష్ నాయక్, సురేష్ నాయక్, కందునూరి ఈశ్వర్ లింగం, ఎస్ ప్రభాకర్, సిహెచ్ చంద్రశేఖర్, తదితరులు పాల్గొని మెమోరాండం సమర్పించారు. గార్ల రైల్వే స్టేషన్ సమస్యలు తన దృష్టికి అనేకసార్లు కమిటీ తరఫున తెచ్చారని, తనవంతుగా తప్పకుండా కృషి చేస్తానని సమ ర్పించిన వారికి కవిత, హామీఇచ్చారు. ఈ కార్యక్ర మంలో సీతంపేట మాజీ సర్పంచ్ డాక్టర్ చందర్, పాల్గొన్నారు.

## ఇల్లందు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు

**కెరటం న్యూస్, గార్ల ప్రతినిధి**

ఇల్లందు శాసనసభ్యులు అభివృద్ధి ప్రదాత కోరం కనకయ్యని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ఇల్లందు మాజీ మార్కెట్ చైర్మన్ భూక్యా నాగేశ్వరరావు మండల నాయకులు కిషన్ యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు షైక్ యాకుబ్ పాషా గులగట్టు లెనిన్ పళ్ళ నరసయ్య కోరం కనకయ్య గారికి పుష్పగుచ్ఛం అందజేసి శాలతో సన్మానించారు.